తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
03 జులై 2025
పేజీలు : 8

## వర్షాకాలం పారిశుధ్య నిర్వహణ పట్ల

# అప్రమత్తంగా ఉండాలి

**పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపాలిటీ లు పని తీరు పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి,జూలై 02 (జనంసాక్షి) : వర్షాకాలం పారిశుధ్య నిర్వహణ పట్ల పట్టణాలలో అప్రమత్తంగా ఉండాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపాలిటీ లు పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. పట్టణాలలో చేపట్టిన అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, త్రాగు నీటి సరఫరా, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ వసూలు, వన్ మహోత్సవం సంబంధిత అంశాల పై కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పట్టణాలలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి ద్వారా చేపట్టిన అంతర్గత రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనులను నిర్ణిత గడువు లోగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. సుల్తానాబాద్ పట్టణంలో ప్రతి రోజూ త్రాగు నీటి సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. పట్టణాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలకు ఎప్పటికప్పుడు చెల్లింపులు చేయాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి వార్డు పరిధిలో పారిశుధ్య నిర్వహణ, ఇంటింటి నుంచి చెత్త సేకరణ కు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుధ్య పనులను రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, రోడ్డు మీద చెత్త, ప్లాస్టిక్ ఉండటానికి వీలు లేదని అన్నారు.ప్రతి రోజూ ఉదయం పారిశుధ్య కార్మికుల పని తీరు మున్సిపల్ అధికారులు తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జూలై నెలాఖరు వరకు సుల్తానాబాద్ పట్టణంలో డంప్ యార్డ్ సమస్య పరిష్కారం చేయాలని అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలో పని చేయని పారిశుధ్య కాంట్రాక్టర్ లను తొలగించాలని అన్నారు.రోడ్ల పై చిత్త వేయకుండా వాణిజ్య వ్యాపారులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.జూలై 15 నాటికి రోడ్డు పై ఎక్కడా చెత్త, ప్లాస్టిక్ ఉండకూడదని అన్నారు.పబ్లిక్ టాయిలెట్స్ శుభ్రంగా మేయింటేన్ చేయాలని అన్నారు. మార్కెట్, పెట్రోల్ బంక్ వద్ద పబ్లిక్ టాయిలెట్స్ ఉండాలని అన్నారు. పబ్లిక్ ప్రదేశాలో చెత్త వేస్తే భారీ జరిమానా విధించాలని కలెక్టర్ సూచించారు. రోడ్ల పై నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, గుంతలను పూర్తి స్థాయిలో పూడ్చివేయాలని అన్నారు.వన మహోత్సవం కార్యక్రమం క్రింద పట్టణాలలో గ్రీనరి పెంచాలని, అవెన్యూ ప్లాంటేషన్ క్రింద 2 మీటర్ల కంటే ఎత్తైన మొక్కలు నాటి, వాటి సంరక్షణకు ట్రీ గార్డ్ కర్ర మొదలైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో చేపట్టిన సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. మురికి కాల్వలో చెత్త వేసే వారిని గుర్తించేందుకు వార్డు అధికారులు చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ యంత్రాంగంతో సహకరించకుండా అపరిశుభ్రత వ్యాప్తి చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. పట్టణాలలో ఎక్కడా అక్రమ నిర్మాణాలు జర్గడానికి వీలు లేదని, మన అనుమతులకు లోబడి నిర్మాణాలు జరుగుతున్నాయో లేదో రెగ్యులర్ గా చెక్ చేయాలని అన్నారు.పట్టణాలలోని రెసిడెన్షియల్ హాస్టల్స్, ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనవసరమైన చెత్త ఉండకుండా చూడాలని అన్నారు. పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం పై విస్తృత ప్రచారం కల్పించి పట్టణంలో 300 ఇండ్లలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు లక్ష్యంగా పని చేయాలని అన్నారు. పాఠశాలలు, హస్టల్స్ లో కూడా సోలార్ ప్యానెల్ ఏర్పాటు ప్రతిపాదనలు అందించాలని అన్నారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి..సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలి..

**✧ స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం పని చేస్తా.. ✧ రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ..**







గోదావరిఖని, జనంసాక్షి :

అభివృద్ధి..సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం పని చేస్తానని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు.ఎన్టీపీసీలోని ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాలో బుధవారం జరిగిన రామగుండం నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశంలో రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు. ముఖ్యఅతిథులుగా నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్, సంగీతం శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ దళారీ వ్యవస్థ లేకుండా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకలను అదే విధంగా పని చేయాలని అన్నారు. నా గెలుపు కోసం పనిచేసిన ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు.ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,ఇందిరమ్మ ఇళ్లు లాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు రూ.500 బోనస్, రైతు భరోసా ద్వారా రైతుల ఖాతాల్లో జమ చేసిన గొప్ప ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి అని కొనియాడారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వడ్ల కట్టింగ్ లేకుండా తడిచిన, రంగు మారిన వడ్లను కొనుగోలు చేపించడం జరిగిందిని చెప్పారు.డివిజన్‌లో, గ్రామాలలో ఉండే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బి ఆర్ ఎస్ పార్టీ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికి, గడపకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. ఎన్నికలు ఎప్పుడూ వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పథకాలతో ధైర్యంగా వెళ్ళి ఓటు అడగాలిని అప్పుడే గెలుస్తారన్నారు. ఎమ్మెల్యేగా నేను గెలవడానికి ఎంత కష్టపడ్డారో మీరు గెలిస్తే ఎక్కువ సంతోషం నాకే ఉంటుందని తెలిపారు.మీ గెలుపు కోసం నా శాయశక్తుల కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పోరేటర్లు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## విద్యాలయాల్లో పిల్లలకు గుణాత్మకమైన బోధన అందించాలి

✧ దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల కోసం సైకిల్స్ ఏర్పాటు

✧ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

5లో

## బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధాజ్ఞలు కొనసాగింపు..

- అనుమతి లేని డ్రోన్, డీజే సౌండ్స్‌పై చర్యలు..
- రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు..
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..



2లో

# బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధాజ్ఞలు కొనసాగింపు..

- అనుమతి లేని డ్రోన్, డీజే సౌండ్స్‌పై చర్యలు..
- రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు..
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది.మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం,అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ నిషేధాజ్ఞలు 01-07-2025 నుండి 01-08-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు.పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు.(భారతీయ న్యాయ సంహిత) బీఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం,1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

**డీజే, డ్రోన్‌లపై నిషేధాజ్ఞలు పొడగింపు..**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల,పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు.ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్దకాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు.ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు.ఈ నిషేధాజ్ఞలు 01-07-2025 నుండి 01-08-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు.(భారతీయ న్యాయ సంహిత) బీఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం,1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

# మట్టి చేతుల్లో-దేశ ప్రేమ హృదయాల్లో..

## - జమాత్ ఏ ఇస్లామీ హింద్ టెమ్రీస్ కౌన్సిలర్ ఖాజీ మొహమ్మద్ ఇస్మాయిల్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
మట్టి, మొక్కలు చేతుల్లో.. దేశ ప్రేమ హృదయాల్లో భారత దేశంలోని ప్రతి బిడ్డ ఒక చెట్టు నాట్టాలని ఖాజీ మహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ వైస్ ప్రెసిడెంట్ -జమాత్ ఇ ఇస్లామీ అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మడియా, మేధావులు, ప్రజలకు గొప్ప శు భవార్త..సీఐఓ పిల్లలతో సృజనాత్మకతకై ఒక పెద్ద కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. (చిల్డ్రన్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్) చిన్నారుల కోసం చిన్నారుల ద్వారా పెద్దల సంరక్షణలో నిర్వహించే జాతీయ వ్యవస్థ పిల్లలలో ఇస్లామిక్ విలువలతో పాటు దేశ ప్రేమ..దేశ సేవ సామాజిక విలువలతో పాటు దేశ చైతన్యం, నాయకత్వ లక్షణాలతో తీర్చిదిద్ది,వారి సంపూర్ణ సమగ్రాభివృద్ధికై అంకితమైన జాతీయ సంస్థ అని పేర్కొన్నారు.10 లక్షల మొక్కలు నాటి వాటి సంరక్షణా బాధ్యతను చిన్నారులకు అప్పగించామన్నారు.భారతదేశాన్ని ఆకుపచ్చగా ఆహ్లాదకరంగా మార్చుడం, చెట్లను జాగ్రత్తగా



చూసుకోవడం, ప్రకృతి పట్ల ప్రేమ..పర్యావరణ సేవ బాధ్యత బాల్యము నుండే వెలువడాలని ఈ ఉద్యమం నిర్వహిస్తుందన్నారు.భూమిపై నిజమైన హీరోగా ఉండటానికి ఇది మనకు మంచి అవకాశం ఉందన్నారు.దీన్ని మనం ఎందుకు ప్రచారం చేస్తున్నామంటే..భూమి వేడెక్కతోంది. చెట్లు నరకటం, అడవులు తగ్గడం..స్వచ్ఛమైన గాలి తగినంత లేదని, మనలాంటి పిల్లలు మన భవిష్యత్తుకు కూడా సహాయం చేయగలదని సీ.ఐ.ఓ నమ్ముతుందన్నారు.ఈ ఉద్యమంలో మనం చేసే పనులు మన పాఠశాల, మదర్సా, మసీదు, పార్క్, పోలీస్ స్టేషన్ మునిసిపల్ కార్యాలయాలతో పాటు మన ఇంటి దగ్గర కూడా ఒక చెట్టును నాటుదామన్నారు.విలేకరుల సమావేశంలో ఇస్లామిక్ ఆర్గనైజేషన్ మెంబర్స్ సయదా రుమానా, అతీఖ్ అహ్మద్, అఖీమ్ అహ్మద్, సీఐఓ క్యాంపేన్ ఆర్గనైజర్ ఫహీమ, కన్వీనర్ ఆయేషా,స్థానిక జమాత ఇస్లామి హింద్ అమీర్ ఎ ముఖమి (అధ్యక్షుడు-ప్రెసిడెంట్) సయ్యద్ జావీద్ అక్మల్ హుస్సేని, ముస్తఫా, ఫసియుద్దీన్, ఖాజామొయినుద్దీన్, గౌసుద్దీన్, ఫహీమా, ఐషా సిద్ధిఖా, హమీదా, సబీరా, ఫాజిల్ అహ్మద్‌ఖాన్, ఇస్లామిక్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# డాక్టర్ బీవీ పట్టాభిరామ్ ఆకస్మిక మృతిపట్ల రాజా దిగ్భ్రాంతి..

## - ఆయన మృతి ఇంద్రజాల, వ్యక్తిత్వ వికాస రంగాలకు తీరనిలోటు..

గోదావరిఖని, జనంసాక్షి :
ప్రముఖ ఇంద్రజాలికులు, ప్రఖ్యాత వ్యక్తిత్వ వికాస నిపుణులు, హిప్నాటిస్ట్ డా.బీవీ పట్టాభిరామ్ ఆకస్మిక మృతిపట్ల స్థానిక ఇంద్రజాలికులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు మేజిక్ రాజా తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన మృతి ఇంద్రజాల, వ్యక్తిత్వ వికాస రంగాలకు తీరని లోటన్నారు. ఆయనతో తనను పేరు పెట్టి పలకరించే వ్యక్తిగత సాన్నిహిత్యం ఉందన్నారు.1980వ దశకంలో తాను మేజిక్ నేర్చుకొనే కొత్తలో ఒక దినపత్రికలో ప్రతి ఆదివారం 'మాయా వినోదం' శీర్షికన వచ్చే మేజిక్ సీక్రెట్స్ ను ప్రాక్టీస్ చేసి ప్రదర్శించే వాడినన్నారు. ఇప్పటికీ ఆ పుస్తకాలు తన వద్ద ఉన్నాయన్నారు. తనకు మేజిక్ లో కలిగే సందేహాలకు ప్రత్యుత్తరం ద్వారా సమాధానమిచ్చేవారన్నారు. ఫోన్లు లేని కాలంలో తాము తరచుగా ఉత్తరాలు రాసుకొనే వారమని,ఆయన నుండి ప్రతియేటా నూతన సంవత్సర శుభాకాంక్షల గ్రీటింగ్ కార్డులు అందుకోవడం ఒక మధురస్మృతియని,ఆ ఉత్తరాలు, గ్రీటింగ్ కార్డులు ఇప్పటికీ అపురూపంగా దాచుకున్నానన్నారు. తాను మేజిక్ నేర్చుకోవడానికి, మెజీషియన్ గా ఎదగడానికి ఆయన ప్రత్యక్ష, పరోక్ష ప్రోత్సాహమూ కారణమన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంతోను ఆయనకు అనుబంధముందని గత ఎఫ్.సీ.ఐ ఆనంద్ కేంద్రాలో నిర్వహించిన పలు ఉగాది ఉత్సవాలలో ఆయన ప్రదర్శనలను తిలకించి ప్రత్యక్షంగా కలుసుకోవడం జరిగిందన్నారు. దివ్యాంగులకు ఆర్థిక సహాయం కోసం స్థానిక కవిత థియేటర్ లో నిర్వహించిన కార్యక్రమానికి కూడా హాజరయ్యానన్నారు.ఆయన పుస్తకాలు ఎన్నో చదివి, తన పర్సనల్ లైబ్రరీలో భద్రపరుచుకున్నానని,గోదావరిఖనిలో ఒక ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు, తల్లిదండ్రులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి హాజరైన ఆయనను కలుసుకొన్నప్పుడు తనకొత్త పుస్తకం 'ఒక్కడు' ఆటోగ్రాఫ్ తో బహూకరించి.. చదివి, తన అభిప్రాయం రాయమన్న విషయాన్ని గుర్తు చేసుకున్నారు. కరీంనగర్, గోదావరిఖనికి వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమాలకు ఎప్పుడు వచ్చినా.. తనను కలుసుకోమని వ్యక్తిగతంగా ఫోన్ చేసే వారన్నారు. గత ఫిబ్రవరిలో హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన ఒక కార్యక్రమంలో గజమాలతో సత్కారాన్ని, పిసి సర్కార్ సీనియర్ స్మారక పురస్కారాన్ని, ఆయన చేతుల మీదుగా అందుకోవడం తన జీవితంలో మరపురాని ఘట్టమన్నారు. మేజిక్ లోను, పర్సనాలిటీ డెవలప్మెంట్, మోటివేషనల్ స్పీకర్ గానూ తాను పట్టాభిరామ్ కు ఏకలవ్య శిష్యుడినన్నారు. ఎందరికో స్ఫూర్తి ప్రదాత, తనకు గురుతుల్యులు డా.బీవీ పట్టాభిరామ్ మృతి ఇంద్రజాల, వ్యక్తిత్వ వికాస రంగాలకు తీరనిలోటని, ఆయన మృతికి తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.



# కార్మిక హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వం

**-ఐఎన్టియూసి కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్**
**-9న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులందరు పాల్గొనాలి**

**యైటింక్లయిన్ కాలనీ జూలై 02 (జనంసాక్షి) :**
సింగరేణి కార్మిక హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా 9న జరిగే దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు, కాంట్రాక్టు కార్మికులందరు పాల్గొనాలని ఐఎన్టియూసి కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-1 ప్రాజెక్టు ఆవరణలో జరిగిన గేట్ మీటింగులో పాల్గొని మాట్లాడారు. దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయడంలో భాగంగా సింగరేణిలోని వివిధ యూనియన్ల నాయకులు మాట్లాడారు. ఈ సమావేశంలో ఐఎన్టియుసి నాయకులు గూనిగంటి వెంకటస్వామి, సయ్యద్ సలీం, రామచందర్, రవి కుమార్, చంద్రశేఖర్, ఏఐటీయూసీ నాయకులు వైవి రావు, ఎంఆర్సిరెడ్డి, డిటి రావు, శేఖర్, టీబీజీకేఎస్ నాయకులు నాగేల్లి సాంబయ్య, పింగిలి సంపత్ రెడ్డి, అల్లం తిరుపతి, శ్రీకాంతారావు సిఐటియు నాయకులు కొమురయ్య, రాజేష్, కార్మికులు పాల్గొన్నారు.

# 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి..

## - సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి ఆర్జీ-1 ఏరియా పరిధి జీడీకే.2ఏ గని ఆవరణలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ద్వార సమావేశాన్ని బుధవారం నిర్వహించారు.సమావేశానికి ఐఎఫ్‌టీయు రీజియన్ ప్రధాన కార్యదర్శి ఈదునూరి రామకృష్ణ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ, ఏఐఎఫ్‌టీయు రాష్ట్ర అధ్యక్షులు జి.రాములు, టీఎస్‌యుఎస్ నాయకులు పోగుల శేఖర్, టీఎన్‌టియుసీ నాయకులు రాజనర్సు మాట్లాడుతూ కార్మిక అనేక పోరాటాలతో, త్యాగాలతో సాధించిన కార్మిక చట్టాలను సాధించుకుంటే ప్రభుత్వం వాటిని కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చే కుట్రలకు ఒడిగట్టిందన్నారు.మోడీ ప్రభుత్వం రెండవసారి అధికారంలో వచ్చిన తర్వాత కరోనా సమయంలో పార్లమెంటులో 29 కార్మిక చట్టాలను 4కోడ్స్‌గా బిల్లు ఆమోదం తెలపబడిందని ఇప్పటివరకు కూడా అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం వెనుకడుగు వేస్తుంది అంటే అది కేవలం కార్మికులు, కార్మిక సంఘాలు ఐక్యతతో ఉన్నారనే భావనతో మాత్రమేనని ఇట్టి కార్మిక వ్యతిరేక విధానాలైన 4 కోడ్స్‌కు వ్యతిరేకంగా కార్మికవర్గం ఐక్యతను చాటడానికి జూలై 9 న జరగబోయే ఒక్కరోజు సమ్మెలో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని లేక పోతే 12 గంటల పని దినంతో పాటు కార్మికులు బానిసత్వంలోకి నెట్టివేయబడతారని ఈ 4కోడ్స్ వల్ల చాలా అంశాలలో కార్మికులకు నష్టం జరిగే విధానాలు ఉన్నాయన్నారు.కార్మిక చట్టాలను కాపాడుకోవడానికి మనవంతుగా సమ్మె విజయవంతం చేయాలని కార్మికులందరికీ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు ఈ.నరేష్, ఐ.రాజేశం, ఎం.కొమరయ్య, ఎస్ ప్రసాద్, సంపత్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## నిజామాబాద్ జిల్లా పెట్రోలియం, డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా ప్రతాప్ గుప్తా

### ఘనంగా సన్మానించిన లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్



**బోధన్, జూలై 2 ( జనంసాక్షి ) :** నిజామాబాద్ పట్టణంలోని కపిల హోటల్ లో మంగళవారం రాత్రి జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోషియేషన్ ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికలలో జిల్లా అధ్యక్షులుగా సి. ప్రతాప్ గుప్తా, ప్రధాన కార్యదర్శిగా పూర్ణ ప్రసాద్, కోశాధికారిగా విజయ్ కుమార్ స్వామిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండు సంవత్సరాల కాలపరిమితితో ఈ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం లమన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడైన సి. ప్రతాప్ గును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని సమస్త పెట్రోలియం డీలర్స్ లకు అధ్యక్షులుగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఎంతో అభినందనీయమని, తాను వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎటువంటి సమస్యలైన త్వరితగతిన పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అధ్యక్షుడు పోలవరం బసవేశ్వర రావు, లయన్స్ కొడాలి కిషోర్, లయన్స్ వై.శ్రీనివాస్ రావు, లయన్స్ పి. వెంకటేశ్వర రావు, లయన్స్ శ్రీదర్, లయన్స్ రవింధర్ ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న జువ్వడి కృష్ణారావు

**మల్లాపూర్ జూలై 02 (జనంసాక్షి)**

మల్లాపూర్ మండలం గుండంపెల్లి గ్రామంలో బుధవారము రోజు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు పాల్గొన్నారు ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్థానిక కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులతో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమంలో జవ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఇల్ల నిర్మాణము వెంటనే పూర్తి చేయాలని నిర్మాణ సమయంలో బిల్లుల కోసం ఎవరికి లంచాలు ఇవ్వకూడదని ఎవరైనాఅవినీతి కి పాల్పడిన పక్షంలో 9440152929 ఫోన్ చేయాలని అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్ పర్సన్అంతడుపుల పుష్పలత నర్సయ్య కాంగ్రెస్ పార్టీగ్రామ శాఖ అధ్యక్షులు తిరుపతి,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వై జలపతి రెడ్డి మాజీ సర్పంచులు మామిడి లక్ష్మారెడ్డి దేవయ్య స్థానిక నాయకులు నరసయ్య అంతడుపుల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి తరలింపు ద్వారా 2 కోట్ల 47 లక్షల99 వేల 500 ఆదాయం

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- 5 మండలాలో 2 కోట్ల 44 లక్షలతో 23 అభివృద్ధి పనులు**

**- చెరువులలో మట్టి తరలింపు పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి,జూలై 02(జనంసాక్షి) :**

మట్టి తరలింపు ద్వారా 2 కోట్ల 47 లక్షల 99 వేల500 ఆదాయం సంపాదించి సంబంధిత మండలాల్లో రోడ్లు పాఠశాలల అభివృద్ధికి ఖర్చు చేయడం జరుగుతుందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలోని చెరువులలో నుంచి ఇప్పటి వరకు 9 వేల 185 ట్రాక్టర్ ట్రిప్పుల మట్టి తరలింపు ద్వారా 2 కోట్ల 47 లక్షల 99 వేల 500 రూపాయల ఆదాయం లభించిందని అన్నారు.పెద్దపల్లి మండలంలోని చేతికుంట చెరువు, కల్వా చెరువు ద్వారా 330 ట్రాక్టర్ ట్రిప్పులు, సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ గ్రామం షాంగై కుంట ద్వారా 71 ట్రాక్టర్ ట్రిప్పులు, శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామ చెరువు ద్వారా 1575 ట్రాక్టర్ ట్రిప్పులు, ఓదెల మండలం లోని కొలనూరు గ్రామంలోని అప్పమాయ చెరువు ద్వారా 2125 ట్రాక్టర్ ట్రిప్పులు, అలిమయ చెరువు ద్వారా 3713 ట్రాక్టర్ ట్రిప్పులు, పెందుర్తి గ్రామంలోని ఊర చెరువు ద్వారా 1191 ట్రాక్టర్ ట్రిప్పులు, మద్దని మండలం సూరాయిపల్లి గ్రామంలోని రెడ్డి చెరువు ద్వారా 180 ట్రాక్టర్ ట్రిప్పులు మొత్తం 9185 ట్రాక్టర్ ట్రిప్పులు మట్టి తరలించమని అన్నారు. మట్టి తరలింపు ద్వారా లభించిన ఆదాయంలో 2 కోట్ల 44 లక్షల రూపాయలతో మంథని, ఓదెల, పెద్దపల్లి, శ్రీరాంపూర్, సుల్తానాబాద్ మండలంలో అంతర్గత సిసి రోడ్లు, ప్రభుత్వ పాఠశాల మరమ్మత్తు పనులకు, కేజీబీవీ లో అదనపు సౌకర్యం కల్పనకు వినియోగించడం జరిగిందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జూలై 8న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ

### జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్

**పెద్దపల్లి,జూలై 02 (జనంసాక్షి) :**

జూలై 8న ఉదయం 11 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న 3 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్,1 సివిల్ అసిస్టెంట్ సర్జన్ (ఎంబిబిఎస్) పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు జూలై 8న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటా తో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని, జనరల్ సర్జరీ గైనకాలజిస్ట్ ,ఆర్థోపెడిక్స్ నిపుణులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వ బడుతుందని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయలు, సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు నెలకు 52,351 రూపాయల వేతనం ఉంటుందని,ఇతర వివరాలకు 949485396 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కు వినతి, సామూహిక ఉత్తరాల పోస్ట్




**ఎడపల్లి, జూలై 2 ( జనంసాక్షి ) :**

వయోవృద్ధుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని యజమాని మరణించిన తరువాత వారికి చెందిన ఆస్తులను వారి భార్య లేదా భర్తల పేరిటనే బదిలీ చేయాలని కోరుతూ బుధవారం సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎడపల్లి మండల తహశీల్దారు దత్తాద్రికి వినతి పత్రం అందించారు. అలాగే రైల్వే ప్రయాణంలో సీనియర్ సిటిజన్స్ కు రాయితీ కల్పించాలని కోరుతూ సామూహిక ఉత్తరాలను పోస్ట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎడపల్లి మండల అధ్యక్షులు పోల మల్కారెడ్డి, ప్రధాన కార్యదర్శి పెరిక రాజలింగం, కార్యవర్గ సభ్యులు కె.శంకర్ గౌడ్, పండరినాథ్, చిలుక నారాయణ, జింక రాజేశం, సి.హెచ్.గంగారెడ్డి, బి.సత్య నారాయణ, టి.వెంకట రమణ, బండారు లక్ష్మణ్, మాదస్తు లింగం, పుప్పాలరాజారెడ్డి, ముప్పరాజుశివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించేందుకు పటిష్ట చర్యలు

**సుల్తానాబాద్,జూలై 02(జనంసాక్షి) :**

ప్రతి యొక్క విద్యార్థిని విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించేందుకు ప్రభుత్వ సహకారంతో పటిష్ట చర్యలు చేపడుతున్నట్టు పాఠశాల ప్రిన్సిపల్ గోల్డి బల్బీర్ కౌర్ అన్నారు. బుధవారం మోడల్ స్కూల్ పాఠశాల ఆవరణలో దాతల సహకారంతో పాటు తాను స్వయంగా కొంత డబ్బులు వెచ్చించి నిర్మించిన వంటగదిని ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించేందుకు నూతనంగా పాఠశాలలో ఆవరణలో వంటగదిని దాతల సహకారంతో నిర్మించుకోవడం జరిగిందని అన్నారు. వంటగది నిర్మాణానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కదాతకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందంతోపాటు విద్యార్థిని, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



## హోటల్ అండ్ రెస్టారెంట్ల యజమానులు కస్టమర్ లకు నాణ్యమైన భోజనం అందించాలి

### - మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

**పెద్దపల్లి,జూలై 02 (జనంసాక్షి) :**





మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు బుధవారం ఉదయం పెద్దపల్లి పట్టణంలోని పలు బార్ అండ్ రెస్టారెంట్లలో తనిఖీలు నిర్వహించారు. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకొని పలు రెస్టారెంట్లకు 32 వేల రూపాయలు జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలోని బార్ అండ్ రెస్టారెంట్ మరియు హోటల్ యజమానులు పట్టణ ప్రజలకు నాణ్య మైన ఆహారాన్ని అందించాలని కుల్లి పోయిన ఆహార పదార్థాలను విక్రయించనట్లయితే జరిమానాలు విధించడం జరుగుతుందని వర్షాకాలం దృష్ట్యా మీ యొక్క కిచెన్ మరియు పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అలాగే త్వరలోనే పెద్దపల్లి పట్టణంలోని అన్ని హోటల్,ఫాస్ట్ ఫుడ్ సెంటర్,బార్ అండ్ రెస్టారెంట్లు ,టిఫిన్ సెంటర్ల యొక్క యజమానులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్,వార్డ్ ఆఫీసర్లు అనిల్,ప్రదీప్,శ్రీనివాస్, సుధీర్,సాగర్, అరవింద్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ముర్మూరు నుంచి మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం

### - ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ పూర్ణ చందర్

**పెద్దపల్లి,జూలై 02(జనంసాక్షి) :**

ముర్మూరు నుంచి నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిందని ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ పూర్ణ చందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.మూర్మూరు హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్.ఎస్.బి పంప్ హౌస్ ప్యానెల్ రూమ్లో గల మిషన్ భగీరథ ప్యానల్ బోర్డులో సాంకేతిక సమస్య తలెత్తడం వలన జూలై 2 ఉదయం 9.45 గంటల నుంచి మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని, మరమ్మత్తు పనులు జరుగుతున్నాయని, మరమ్మత్తు పూర్తి కాగానే నీటి సరఫరా పునరుద్ధరించ బడుతుందని, అందరూ సహకరించాలని మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బాలికల శౌచాలయం ప్రారంభించిన జిల్లా విద్యాధికారి

- బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్మాణం



**పిట్లం,జూలై02,(జనంసాక్షి) :** మండల పరిధిలోని గోద్మేగం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిగ్ హెల్ప్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రతినిధి చాంద్ పాషా ఆధ్వర్యంలో రూ. 2.50లక్షలతో బాలికల కోసం శోచాలయలను జిల్లా విద్యాధికారి రాజు ప్రారంభించారు. అనంతరం సంస్థ ప్రతినిధి చాంద్ పాషాను అబినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దేవిసింగ్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్,బిగ్ హెల్ప్ సంస్థ ప్రతినిధులు అంజల్ రెడ్డి, అజ్మత్ పాషా, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు



**పెద్ద కొడప్గల్ జూలై 02 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని సిద్ధి వినాయక ఇండస్ట్రీస్ మల్కాపూర్ రైస్ మిల్‌ను బుధవారం జాయింట్ కలెక్టర్ విక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. రైస్‌మిల్‌లో నిల్వ ఉన్న ధాన్యాన్ని, రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. తదనంతరం వనమహోత్సవం సందర్భంగా రైస్ మిల్ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోసారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ మల్లి కార్జున్, ఉన్నారు.

## సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలి

- ఎంపీడీవో



**పెద్ద కొడప్గల్ జూలై 02 (జనంసాక్షి):** వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఇన్చార్జి ఎంపీడీవో లక్ష్మి కాంత్ రెడ్డి సూచించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, హరితహారంలో టార్గెట్ ప్రకారం మొక్కలు పెట్టాలన్నారు. క్రమం తప్పకుండా మురికి కాలువలను శుభ్రం చేయించాలని, పరిశుభ్రతపై గ్రామంలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.

## మహాన్యూస్ పై దాడిని ఖండించిన జర్నలిస్టులు

- తహసిల్దార్ కు,ఎస్ఐకు వినతి పత్రాలు అందచేత




**పిట్లం,జూలై02,(జనంసాక్షి) :** తెలుగు న్యూస్ చానెల్ మహా న్యూస్ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంపై దుండగులు దాడి చేశారు. ఈ సంఘటనకు నిరసనగా బుధవారం మండల కేంద్రంలో గల తహసిల్దార్ రాజా నరేందర్ గౌడ్ కు,స్థానిక ఎస్ఐ రాజుకు మండల జర్న లిస్టుల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహా న్యూస్ జర్నలిస్ట్ గంగన్న,ఏబీఎన్ రిపోర్టర్ దస్తాగౌడ్, మండల జర్నలిస్ట్ ప్రధాన కార్యదర్శి ముఖీద్, కలీ0,సలీం,కిష్టారెడ్డి, జ్ఞానేశ్వ ర్,రామకృష్ణ,హరి,సాయిప్రసాద్ పాల్గొన్నారు.

## మేరు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు



**రుద్రంగి జూలై 2 (జనంసాక్షి) :** రుద్రంగి మండల కేంద్రంలో బుధవారం మేరు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు అమ్మ వారికి సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి గట్ల మీద మాట్లాడుతూ. మేరు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు పండగ నిర్వహించామని తెలిపారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు గట్ల ప్రకాష్, రాజు, రవి, లక్ష్మీ, నరసయ్య, శ్యామ్, సాగర్, ప్రదీప్, విజయ్, సుధీర్, రాహుల్ ,అఖిల్ ,చింటూ, ఉమేష్ ,సురేష్, శ్రావణ్, రామచంద్రం పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్ర విజ్ఞానాన్ని అవగతం చేసుకోవాలి

- భూ భౌతిక శాస్త్రవేత్త ముక్కెర లక్ష్మీనారాయణు



**రాయికల్ జూన్2 (జనంసాక్షి ):** రాయికల్ మండలం ఇటిక్యాల ఉన్నత పాఠశాలను సందర్శించిన శాస్త్రవేత్త ముక్కల లక్ష్మీనారాయణ విద్యార్థులతో మాట్లాడారు విద్య ఆవశ్యకత గురించి దిశ నిర్దేశం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. విద్యార్థులు చిన్నతరం నుండే శాస్త్ర విజ్ఞానాన్ని అర్థం చేసుకొని శాస్త్రీయ దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలని ప్రతి అంశాన్ని శాస్త్ర విజ్ఞానానికి అనుసంధానంగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ జియో మాగ్నెటిసం ఉత్తరఖండ్ లో భూ భౌతిక శాస్త్రవేత్తగా పనిచేస్తున్న ముక్కెర లక్ష్మీనారాయణ గారు సూచించారు వీరు ఉన్నత పాఠశాల ఇటిక్యాలకు అతిథిగా హాజరై విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించార గైడెన్స్ పై మార్గనిర్దేశం చేశారు పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాయికల్ మండలంలోని మూట పెల్లి గ్రామవాసి ముక్కెర లక్ష్మీనారాయణ దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త కావడం అభినందనీయమని వీరు భారతదేశం నుండి అంటార్కిటికాకు పరిశోధన కోసం వెళ్లిన శాస్త్రవేత్తల బృందంలో సభ్యులుగా ఉన్నారని ఆయన సేవలను కొనియాడారు వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదాశివ్ గారు సైన్సు ఉపాధ్యాయులు గాజంగి రాజేశం మరియు ముక్కెర శేఖర్ ఉపాధ్యాయులు వేల్పుల స్వామి ఎద్దండి రమేష్ హనుమంతరావు జియావుద్దీన్ శ్రీలత స్వర్ణలత నీరజ ముజాహిద్ పాల్గొన్నారు.

## ఈ నెల 4న ఎల్బీ స్టేడియంలో నిర్వహించబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 2 (జనంసాక్షి) :** కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులై జహీరాబాద్ పార్లమెంట్ ఇన్చార్జిగా ఉన్న ఉప్పల శ్రీనివాస్ గుప్తాను సన్మానించారు. అనంతరం శ్రీనివాస్ గుప్తా, కైలాస్ శ్రీనివాసరావు లు మాట్లాడుతూ ఈ నెల 4న ఎల్బీ స్టేడియంలో నిర్వహించబోతున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల బహిరంగ సభకు మరియు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరవుతున్నా సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదేశానుసారం నియోజకవర్గంలోని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పార్టీ మండల అధ్యక్షులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు,సర్పంచులు, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలందరూ పెద్ద ఎత్తున తరలి వచ్చి ఈ సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పండ్ల రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడుగుల శ్రీనివాస్, జిల్లా లీగల్ చైర్మన్ దేవరాజు గౌడ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్,బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పుట్నాల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు కన్నయ్య రవీందర్ గౌడ్ చాట్ల రాజేశ్వర్, రాజా గౌడ్, బట్టు మోహన్, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మత్, లక్కపత్ని గంగాధర్, పడిహార్ కిరణ్, పాల్గొన్నారు.

# డిఎస్పీ యాకుబ్ రెడ్డికి ఘనంగా వీడ్కోలు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 2 (జనంసాక్షి) :** ఏఆర్ డీఎస్పీ యాకూబ్ రెడ్డికి జిల్లా పోలీసుల తరపున బుధవారం ఘనంగా వీడ్కోలు తెలిపారు. బదిలీపై హైదరాబాద్ కమిషనరేట్‌కు వెళ్లనున్న ఏఆర్ డీఎస్పీ యాకూబ్ రెడ్డి కి, జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ కె. నరసింహ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, డీఎస్పీని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఏఆర్ డీఎస్పీగా యాకూబ్ రెడ్డి అత్యుత్తమ సేవలు అందించారు. ఎన్నికల సమయంలో పార్లమెంట్, ఎమ్మెల్సీ మరియు పోటీ పరీక్షల సందర్భాల్లో భద్రత ఏర్పాట్లను విజయవంతంగా నిర్వహించారు. ఆయన శ్రద్ధ, నిబద్ధత, అంకితభావం పోలీస్ విభాగానికి మంచి పేరు తెచ్చారని. ప్రభుత్వ ఉద్యోగంలో బదిలీలు సర్వసాధారణం అయినా, ఎక్కడ పనిచేసినా వృత్తి ధర్మాన్ని పాటిస్తూ సేవలందించడం యాకూబ్ రెడ్డి చూపిన మంచి ఉదాహరణ అని ప్రశంసించారు. ఈ సందర్భంగా డీఎస్పీ యాకూబ్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ఏఆర్ విభాగంలో ఒక సంవత్సరం పాటు సేవలందించడం నాకు ఎంతో సంతృప్తికరంగా అనిపిస్తోంది. ఈ సమయంలో పోలీస్ అధికారుల సహకారం మరువలేనిది. జిల్లాలో యువశక్తితో, స్పష్టమైన విజన్‌తో పోలీస్ వ్యవస్థను ముందుకు నడిపిస్తున్న జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, నేతృత్వంలో పని చేయడం నా వృత్తి జీవితంలో గర్వ కారణంగా నిలిచింది. ఆయన అందించిన మార్గదర్శనం, ప్రోత్సాహం జీవితాంతం గుర్తుండిపోయే అనుభవం అని డిఎస్పి అన్నారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సంతోష్ కుమార్, నవీన్ కుమార్, కృష్ణ, పీసీఆర్ సీఐ శ్రీధర్, ఆర్ఐలు, ఎస్ఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణ కృషి చేయాలి



**చొప్పదండి, జూలై 2( జనంసాక్షి ):** ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసర ప్రాంతాలలో మొక్కలు నాటి వాటి సంరక్షణ కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ నాగరాజు పిలుపునిచ్చారు .తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని గుమ్లాపూర్ ఎక్స్ రోడ్ వద్ద నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రతి ఒక్కరు తమ వంతుగా మూడు మొక్కలు నాటి వాటి సంరక్షణ కృషిచేసి పట్టణాన్ని హరితమయం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యాలయాల్లో పిల్లలకు గుణాత్మక మైన బోధన అందించాలి

**- దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల కోసం సైకిల్స్ ఏర్పాటు - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఎలిగేడు,జూలై 02(జనంసాక్షి) :**
విద్యాలయాల్లో పిల్లలకు గుణాత్మకమైన బోధన అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎలిగేడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుల్తాన్ పూర్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తాన్ పూర్ గ్రామం మాజీ సర్పంచ్ కీ.శే .తానిపర్తి కాంతారావు జ్ఞాపకార్థం వారి 6 కుమారులు పాఠశాలకు అందించిన దాదాపు 5 లక్షల రూపాయల విలువ గల ఎలెక్ట్రిక్ ఆటో ను,19977-78 సంవత్సర 7వ తరగతి విద్యార్థులు అందించిన 2 లక్షల 16 వేల రూపాయల విలువ గల డైనింగ్ టేబుల్ సెట్ లను ప్రారంభించారు.సుల్తాన్ పూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా 9 లక్షల రూపాయలతో శిధిలావస్థలో ఉన్న డైనింగ్ హాల్ రిన్నోవేషన్ పనులు, 5 లక్షల రూపాయలతో చేపట్టిన అంతర్గత రోడ్డు, గేటు ఏర్పాటు పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలోని విద్యార్థులకు అవసరమైన షూస్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు సైకిల్స్ అందించేందుకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలకు దాతలు అందించిన కిచెన్ షెడ్డు కు అవసరమైన 9 డైనింగ్ టేబుల్స్, 18 బెంచీలను కలెక్టర్ పంపిణీ చేశారు. విద్యాలయాల్లో విద్యార్థులకు సరైన బోధన అందించేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎలిగేడు తహసీల్దార్ యాకన్న,



ఎంపిడిఓ భాస్కర్ రావు, మండల విద్యాశాఖ అధికారి పాఠశాల హెడ్మాస్టర్ నరేంద్ర చారి, సంతోష్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ్ కాంపిటీషన్ పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్



**పెద్దపల్లి,జూలై 02(జనంసాక్షి) :**
జిల్లాలో నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీ (ఎన్.ఎస్.పి.సి) 2025 పోస్టర్ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ మార్పుల ప్రభావాల నుంచి రక్షణ కోసం విద్యార్థుల్లో పర్యావరణ నైపుణ్యాలు, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవడం అత్యంత అవసరమని, మొక్కలు నాటడం, నీటి సంరక్షణ, వ్యర్థాల వేరుచేయడం వంటి పద్ధతులు ప్రతి విద్యార్థికి అలవాటవ్వాలిని పేర్కొన్నారు. ఈ పోటీనిహరిత్ ద వే ఆఫ్ లైఫ్ అనే నినాదంతో పర్యావరణ సంరక్షణ అనే ఉద్దేశంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తోందన్నారు. ఈనెల 1 నుండి ఆగస్టు 21 వరకు రిజిస్ట్రేషన్లు అందుబాటులో ఉంటాయనీ, కేంద్ర విద్యా, పర్యావరణ మంత్రిత్వ శాఖల సహకారంతో ఈ పోటీని నిర్వహిస్తున్నారని చెప్పారు. ఫలితాలు ఆగస్టు 30న విడుదల విడుదల చేస్తామన్నారు.పోటీ ఐదు విభాగాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి, 6వ తరగతి నుండి 8వ తరగతి, 9వ తరగతి నుండి 12వ తరగతి, డిగ్రీ, పీజీ, పరిశోధన విద్యార్థులు, ఇతరులు, సాధారణ పౌరులు పోటీలో పాల్గొనడానికి ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఈకో మిత్ర అనే మొబైల్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయవచ్చున్నారు. హిందీ, ఇంగ్లీష్ సహా అనేక భాషలలో క్విజ్ అందుబాటులో ఉంటుందని, మొక్క నాటుతున్న, నీరు సేవ్ చేస్తున్న లేదా వ్యర్థాలను వేరు చేస్తున్న మీ సెల్ఫీని అప్లోడ్ చేయడం తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రతి విద్యార్థికి పాల్గొన్నందుకు ఈ సర్టిఫికెట్ ఇవ్వబడుతుందని, ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన విద్యా సంస్థలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వనున్నట్లు తెలిపారు.జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు ఈ పోటీలో పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా విద్యాధికారి డి. మాధవి, అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పిఎం షేక్, జిల్లా జాతీయ హరితదళం కోఆర్డినేటర్ గూళ్ళ అంజన్ కుమార్, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ సిహెచ్. మల్లేష్, జిసిడివో కవిత, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోడ్ల పై తిరిగే కేజ్ వీల్స్ ట్రాక్టర్ల వాడకం నిషేదం

**✧ దొరికితే భారీ జరిమానా ✧తహసీల్దార్ బషీరుద్దీన్,ఎంపీడీవో దివ్యదర్శనరావు**

**సుల్తానాబాద్,జూలై 02(జనంసాక్షి) :**



జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఆదేశాల మేరకు రోడ్ల పై తిరిగే కేజీ వీల్స్ ట్రాక్టర్ వాడకం పూర్తిగా నిషేధించడం జరిగిందని తహసిల్దార్ ఎండిబషీరుద్దీన్, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు తెలిపారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో,సంబంధిత అధికారులు కేజ్ వీల్స్ ట్రాక్టర్ ఓనర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కేజ్ వీల్స్ ట్రాక్టర్ల ను రోడ్లపై నడపరాదనీ,కేజ్ వీల్స్ ట్రాక్టర్లతో రోడ్డు పై నడపడం వల్ల రోడ్లు శాశ్వతంగా పాడవుతున్నాయని, గుంతలు అధికంగా ఏర్పడటం వల్ల ప్రమాదాలు సైతం జరుగుతున్నాయన్నారు.రోడ్ల పై కేజీ వీల్స్ వాడకాన్ని పూర్తి స్థాయిలో నిషేధించడం జరిగిందని, కేజ్ వీల్స్ యజమానులందరికీ సంబంధిత గ్రామ కార్యదర్శుల ద్వారా నోటీస్ కూడా జారీ చేశామన్నారు.నిబంధనలను ధిక్కరించి గ్రామ రోడ్ల పై కేజీ వీల్స్ ట్రాక్టర్ వాడుతూ దొరికితే మొదటిసారి 5000 రూపాయలు, రెండవసారి 10,000 రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని, మూడవసారి దొరికిన వారికి 20 వేల రూపాయల జరిమానా విధించడంతో పాటు సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని తహసిల్దార్ బషీరుద్దీన్, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు హెచ్చరించారు. కేజీ వీల్స్ ట్రాక్టర్లు రోడ్లపై తీసుకువచ్చి రోడ్లను నాశనం చేస్తే మన అభివృద్ధిని మనమే అడ్డుకున్నట్టు అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశం లో తహసిల్దార్ బసీరుద్దీన్,ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, ఎం పి ఓ. సమ్మి రెడ్డి ఎం ఏ ఓ, ఏ. యీ. పి. ఆర్ సచిన్, ఎస్ .హెచ్ వో గ్రామ కార్య దర్శులు పాల్గొన్నారు.



**నూతన మున్సిపల్ కమిషనర్ రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఉస్తెం శ్రీనివాస్ ముదిరాజ్**

సుల్తానాబాద్,జూలై 02(జనంసాక్షి) :
సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన తిప్పరాజు రమేష్ ను బుధవారం,ప్రగతి మత్స్య కార్మిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉత్సెం శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలోని తన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి బొకియో అందజేసి శు భాకాంక్షలు తెలిపిన అనంతరం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉస్థేంశ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో అన్ని వార్డులో ఉన్న అపరిస్కృత సమస్యల పరిష్కారానికి కమిషనర్ కృషి చేయాలని కోరగా, కమిషనర్ రమేష్ సానుకూలంగా స్పందించి మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం చేస్తానని పేర్కొన్నారు.




## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ రమేష్

**సుల్తానాబాద్,జూలై 02(జనంసాక్షి) :**
100 రోజుల ప్రణాళిక లో భాగంగా బుధవారంమున్సిపల్ కమిషనర్ తిప్పరాజురమేష్ స్థానిక లిరెండో వార్డు రజక నగర్ లో 13వ వార్డు పుసాలలోలి పారిశుద్ధ్య పనులను పరిశీలించి,చెత్తను రోడ్లపై వేయకుండా తడి పొడి చెత్తగా రెండు డబ్బాలలో,వేరు చేసి వార్డులలోకి వచ్చే స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలని వార్డు ప్రజలకు సూచించారు. అంతే కాకుండా వర్షాకాలం దృష్ట్యా డెంగ్యూ, మలేరియా వంటి రోగాలు ప్రబల కుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య పనుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా, తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ తో పాటు,సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు, మున్సిపల్సిబ్బంది శ్రావణ్ కుమార్, రాజ్ కుమార్ ,శశి కుమార్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## శిథిలమైన వాటర్ ట్యాంకును పరిశీలించిన కమిషనర్ రమేష్



**సుల్తానాబాద్,జూలై 02 (జనంసాక్షి) :**
మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో గత కొన్ని సంవత్సరాలుగా వాటర్ ట్యాంక్ తో పాటు మెట్లను బుధవారంమున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పరిశీలించారు. గత కొన్ని సంవత్సరాలుగా వాటర్ ట్యాంక్ మెట్లు విరగడంతో ట్యాంకును శుభ్రపరచడం లేదని తద్వారా పూసాల గ్రామ ప్రజలకు వివిధ రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని గ్రామస్తులు పూసాల గ్రామానికి చెందిన యువ నాయకులు పురం రమణ ఆందోళన వ్యక్తం చేయడంతో ఎట్టకేలకు స్పందించిన కమిషనర్ సిబ్బందితో కలిసి వాటర్ ట్యాంక్ ను పరిశీలించి త్వరలోనే సమస్యను పరిష్కారం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు, మున్సిపల్ సిబ్బంది రాజ్ కుమార్, శ్రావణ్ కుమార్, శశి కుమార్, వాటర్ సప్లై ఇన్చార్జ్ భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణం కోసం ముగ్గు పోసిన జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్**



సుల్తానాబాద్, జూలై 02(జనంసాక్షి) : ఈనెల 7న జరగనున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని బుధవారం సుల్తానాబాద్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహం చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ నూతన జెండా నిర్మాణం కోసం జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి వెంకటేశ్వరరావు ముగ్గు పోశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని గ్రామాలలో నూతన జెండా గద్దెల నిర్మాణంలో భాగంగా సుల్తానాబాద్ లో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మాదిగలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేసిన ఉద్యమ కృషి ఫలితంగా ఏబిసిడి వర్గీకరణకు ప్రభుత్వం ముందుకు వచ్చి గవర్నర్ ఆమోదం కూడా జరిగిందని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ జరుగుతే మాదిగ సామాజిక వర్గానికి విద్య ఉద్యోగ రంగాలలో న్యాయం జరుగుతుందని తాళ్లపల్లి మనోజ్ గౌడ్ ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి దశరథంతోపాటు పలువురు పాల్గొన్నారు.

## అయ్యప్ప అలయంలో ఉత్తర నక్షత్ర వేడుకలు

- అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు
- అలయంలో 18,51,108 ప్రదక్షిణ లు చేసిన భక్తులు



ఇబ్రహీంపట్నం/ మెట్ పల్లి, (జనంసాక్షి) :జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రం ఉత్తర నక్షత్రం సందర్భంగా స్వామి వారి అలయంలో ఉదయం నుండి భక్తులు 18, 51,108 ప్రదక్షిణలు చేశారు. అనంతరం అర్చకులు అశోక్ శర్మ,శుక్ల సాగర్ శర్మల అధ్వర్యంలో అయ్యప్ప స్వామి వారికి పంచామృత అభి షేకం, అష్టోత్తర పుజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దోమ్మ టీ ప్రవీణ్, ఉపాధ్యక్షులు అంకతి భరత్ కుమార్, కోశాధికారి బండారి మారుతి, కార్యదర్శి చిలమంతుల శివ,చిట్యల నరేష్, నరేందర్,గంగ శ్రీని వాస్, మెత్కురి సత్యనారాయణ గౌడ్,భక్తులు పాల్గొన్నారు.

## బోయినపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు



బోయిన్ పల్లి జూలై 02 (జనంసాక్షి) : బోయినపల్లి మండల కేంద్రంలో విశ్వ బ్రాహ్మ ణుల ఆధ్వర్యంలో గ్రా మ దేవత అయిన పోచ మ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నెత్తి న బోనం ఎత్తుకొని బైండ్ల పూజారుల విన్యాసాల మధ్య డప్పు చప్పుల మధ్య పోచమ్మ ఆలయానికి వెళ్లి పోచమ్మ తల్లికి నైవేద్యం సమర్పించా రు. అంతకుముందు విశ్వ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో నూతనంగా సార గమ్మును తయారు చేసి బైండ్ల పూజారులతో గ్రామ కూడలిలో ప్రతిష్ఠిం చారు. ఈ కార్యక్రమంలో మహిళలు,విశ్వ బ్రాహ్మణులు పాల్గొని పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించి వర్షాలు సంవృద్ధి గా కురిసి గ్రామ ప్రజలు అం రూ సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆ పోచమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో బోగోజీ భూమయ్య,ఉదారి నరసింహ చారి,బోగోజీ గంగాధర్ చారి,బ్రహ్మ ప్రసాద, మొగలోజీ లక్ష్మీ రాజం,మొగలోజీ గంగా చారి,అక్క పల్లి శంకరయ్య, రజనీకాంత్, సత్త య్య,లక్ష్మణ్,హనుమండ్లు,సత్తయ్య,శేఖర్,ఆంజనేయులు,రమేష్ చారి,వీర భద్ర చారి,వెంకటేశం,లక్ష్మయ్య,రవి, ఉన్నారు.

## ముంపు గ్రామాల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి



బోయిన్ పల్లి జూలై 02 (జనంసాక్షి) : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలంలో ని మిడ్ మానేరు ముంపు గ్రామా ల సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని కోరుతూ స్థానిక బోయినపల్లి తహసిల్దార్ నారాయణ రెడ్డికి ముంపు గ్రామాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్య క్రమంలో ముంపు గ్రామాల ఉపాధ్యక్షులు కొండం శ్రీనివాస్ రెడ్డి ,బిజెపి మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురాములు ,మాజీ మండలాధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ,సీనియర్ నాయకులు జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి ,సారంపల్లి రాజు, స్వామి కుమార్, నలిమెల రజనీకాంత్, సుంకపాక ప్రభు, ధర్మేంద్ర, కార్తీక్ ముంపు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## విజ్ఞానాన్ని విచారణ సాధనగా వాడాలి

- నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



నిజామాబాద్ జిల్లా బ్యూరో జూలై 02 (జనంసాక్షి) : సమాజంలో మారుతున్న కాలానికి తగ్గట్టుగా చట్టాలను, విజ్ఞానా న్ని విచారణ సాధనంగా మార్చుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పేర్కొన్నారు. నిజామాబాద్ పోలీ స్ కమిషనరేట్ కార్యాలయంలో జోన్ -2 బాసర లెవల్ పోలీస్ డ్యూటీ మీట్ – 2025 కార్యాక్రమం (నిజామాబాద్ జగిత్యాల్, నిర్మల్, అదిలా బాద్ జిల్లాలు) పోలీస్ డిపార్ట్మెంట్లో పోటీలను బుధవారం నిర్వహిం చారు. ఈ పోటీలను పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమను తాము మెరుగుపరుచు కుని ఉత్తమ ప్రతిభ కనబరచడం కోసం తద్వారా కన్వెన్షన్ పెంచడం కో సం ఈ పోటీలు ఉపయోగపడతాయని అన్నారు. ఇందులో మంచి ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్ర స్థాయిలో జరిగే డ్యూటీ మీట్ ఈ కార్యాక్రమం లో నిజామాబాద్ అద నపు డి.సి.పి (అడ్మిన్) బస్వారెడ్డి, అదనపు డి.సి.పి (ఎఆర్) రామ్ చందర్ రావ్, సి.సి.ఎస్. ఎ.సి.పి నాగవేంద్ర చారీ, జగి త్యాల్, నిజామాబాద్, నిర్మల్ అదిలాబాద్ సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.

## ఈ నెల 4న ఎల్బీ స్టేడియంలో నిర్వహించబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 2 (జనంసాక్షి) : కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులై జహీరాబాద్ పార్ల మెంట్ ఇన్చార్జిగా ఉన్న ఉప్పల శ్రీనివాస్ గుప్తాను సన్మానించారు. అనంతరం శ్రీనివాస్ గుప్తా, కైలాస్ శ్రీనివాసరావులు మాట్లాడుతూ . ఈ నెల 4న ఎల్బీ స్టేడియంలో నిర్వహించబోతున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల బహిరంగ సభకు మరియు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరవుతున్నా సందర్భంగా రాష్ట్ర ప్రభు త్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదేశానుసారం నియోజకవర్గంలోని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పార్టీ మండల అధ్యక్షులు మాజీ మున్సిపల్ కౌన్సిల ర్లు, మాజీ జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు,సర్పంచులు, సీనియర్ నాయకులు, అను బంధ సంఘాలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలందరూ పెద్ద ఎత్తున తరలి వచ్చి ఈ సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పండ్ల రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు



గుడుగుల శ్రీనివాస్, జిల్లా లీగల్ చైర్మన్ దేవరాజు గౌడ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్,బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పుట్నాల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు కన్నయ్య రవీందర్ గౌడ్ చాట్ల రాజేశ్వర్, రాజా గౌడ్, బట్టు మోహన్, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మత్, లక్కపత్ని గంగాధర్, పడిహార్ కిరణ్, పాల్గొన్నారు.

# చెరువును తలపిస్తున్న ప్రధాన రహదారి





ముత్తారంజులై 02 (జనంసాక్షి) : ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్డు చెరువును తలపిస్తుంది. ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో రహదారి పై వర్షం నీరు చేరి చెరువును తలపించే విధంగా తయారైంది. మచ్చుపేట గ్రామం ప్రధాన రహదారి వద్ద నీరు పోవడానికి మార్గం లేక రోడ్డుపై నీరు చే రడంతో మచ్చుపేట,లక్కారం, ఖజిపల్లె,సర్వారం,ఇద్దులపూరం, కల్వశ్రీ రాం పూర్, వరంగల్ హనుమకొండ,వెళ్లే వాహనదారులు అతి కష్టం మీద ఆ రోడు పై నుండి ప్రయాణాలు సాగిస్తున్నారని గ్రామస్తులు అంటున్నారు. గ్రామంలో ఇరువైపులా డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో నీరు పోవడానికి మార్గం లేక రోడ్లపైకి వచ్చి చేరుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామం లో నిర్మించిన సిమెంట్ రోడ్డు నిర్మించి సంవత్సరాలు అవడంతో రోడ్డు గుంత లు ఏర్పడి వాటిలో వర్షపు నీరు నిండి ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నాయని. అంతేకాకుండా గ్రామంలో నీరు నిల్వ ఉన్న ప్రాంతంలోని ప్రజలు రోగాల బారినపడే అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయని గ్రామస్తులు అంటు న్నారు. కురుస్తున్నా భారీ వర్షాల కారణంగా మలేరియా,డెంగీ వంటి ప్రాణాం తక వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. దోమల నివారణకు గ్రామంలో బ్లీచింగ్, శానిటేషన్ తదితర చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

### గ్రంథాలయాన్ని నిరుద్యోగుల

## ఉద్యోగ నిలయాలుగా మారుస్తాం

- పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలో శాఖ గ్రంథాలయాన్ని స్థానిక గ్రంథాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు కలిసి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరి శ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో వాటర్ బోర్వెల్, మోటా ర్లీ, రేకల్ షెడ్, సుమారు పది లక్షల నిధులతో మంతి శ్రీధర్ బాబు నిర్వ హించబోతున్నారు. త్వరలోనే మంథని గ్రంథాలయ భవనాన్ని జిల్లాలోని అతి సున్నితమైన భవనాన్ని నిర్మాణం చేస్తానని అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో గ్రంథాలయాన్ని నిరుద్యోగుల ఉద్యో గ నిలయాలుగా మారుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ నియం త్రణ మండలి మెంబర్ శశిభూషణ్ కాచే, సహకార చైర్మన్ కొత్త శ్రీనివాస్, జిల్లా ఆర్టీఏ మెంబర్ మంథని సురేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆయిల్ ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, సీనియర్ నాయకుడు అజీమ్ ఖాన్, కుడుదుల వెంకన్న, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, సోషల్ మీడియా జిల్లా ఇంచార్జ్ ఆరేల్లి కిరణ్ గౌడ్, ఎస్సీ సెల్ మం డల అధ్యక్షులు మంథని రాకేష్, ఆరెల్లి వరుణ్ గౌడ్, బెజ్జంకి డిగంబర్, గద్దం సత్యనారాయణ, బూడిద రమేష్, చంద్రు విజయ్, ఎరుకల సురేష్, శ్రీనివాసు ఫహీం. శంకర్ లింగం, పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే



కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 2 (జనంసాక్షి) : రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే. స్థానిక రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వ ర్యంలో ఘనంగా డాక్టర్స్డే ను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా డిఎంహెచ్ఓ చంద్రశేఖర్ డాక్టర్ రమణ, మరియు రోటరీ అస స్టెంట్ గవర్నర్ ఎం జైపాల్రెడ్డిలు మాట్లాడుతూ ప్రపంచంలో గౌరవనీయ మైన వృత్తి ఏదైనా ఉంది అంటే అది డాక్టర్ అని ప్రతి డాక్టర్ దైవంతో సమా నమని ఇలాంటి డాక్టర్స్ డే రోజు డాక్టర్ని సన్మానించుకోవడం మన అందరి బాధ్యత అని తెలిపారు. భూమి మీద కనిపించే దైవం డాక్టర్ అని ఈ డాక్టర్స్ డే రోజు 25 మంది డాక్టర్లని సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందని తెలి పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్, డాక్టర్ రమణ, ,రోటరీ అసిస్టెంట్ గవర్నర్ ఎం జైపాల్ రెడ్డి, ప్రెసిడెంట్ శంకర్, సెక్రెటరీ సబ్బని కృష్ణ హరి, ట్రెజరర్ పి వెంకటరమణ, ప్రోగ్రాం చైర్మన్ వెంకట్రాజం, శ్రీశైలం ,డాక్టర్ బాలరాజు, డాక్టర్ రవీందర్ రెడ్డి, పున్నరాజేష్, రాజనర్సం హరెడ్డి ,అయిత బాలకిషన్ ఇతర రొటేరియన్స్ పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య



గోదావరిఖని, (జనంసాక్షి ) : ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చో టు చేసుకుంది. ఎన్టీపీసీ ఎస్సై టి.ఉదయ్కిరణ్ తెలి పిన వివరాల ప్రకారం రామగుండం కార్పోరేషన్ పరి ధి ఐదో డివిజన్ మల్యాపూర్ గ్రామంలో నివసిస్తున్న శ్రీ రాముల రవి(44) అనే వ్యక్తి కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నా డు. మృతుని భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై తెలిపారు. మృతునికి ఒక కూతురు ఉన్నారు.

# సరి అయిన పత్రాలు లేని టిప్పర్ పట్టివేత




ముస్తాబాద్ జూలై 2 (జనంసాక్షి ): ముస్తాబాద్ మండలం గూడెం గ్రామ శివారులో బుధవారము సిరిసిల్ల వాహన త నిఖీ చేయగా సరియైన పత్రాలు లేని టిప్ప ర్ను పట్టుకున్నట్లు వాహన తనిఖీ అధికారి వంశీధర్ తెలిపారు. ఆయన తెలిపిన వివ రాల ప్రకారం కరీంనగర్ జిల్లా చింతకుంటకు చెందిన రామగిరి ప్రభాకర్ నదు పుతున్న టీఎస్ 12 యు బి 2479 నంబర్ గల టిప్పర్ గూడెం శివారులో ఆపి తనిఖీ చేయగా సరైన పత్రాలు లేని కారణంగా కేసు నమోదు చేసి పోలీస్ స్టేష న్కు తరలించినట్లు వంశీధర్ తెలిపారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



నాగిరెడ్డిపేట,జూలై 2 (జనంసాక్షి): మండలములోని మెల్లకుంట తండా గ్రా మానికి చెందిన కళ్యాణ లక్ష్మి చెక్కులు లబ్ధిదారులైన రామావత్ లక్ష్మి,అంగోత్ పద్మ ఇంటి వద్దకు బుధవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి కళ్యాణ్ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ అని పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ఎజెండాని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుర్ర వాసురం నాయక్,కుర్ర వజ్ర నాయక్, కార్యకర్తలు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి



పెద్ద కొడప్గల్ జూలై 02 (జనంసాక్షి): జూలై 7వ తేదీన ఎమ్మార్పీఎస్ 31వ ఆవి ర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించాలని ఎమ్మార్పీఎస్ పెద్ద కొడప్గల్ మండల అధ్యక్షుడు సర్వగల్ల రవీందర్ పి లుపునిచ్చారు. బుధవారం కాస్లాబాద్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ మూడు దశా బ్దాలుగా పోరాడి సాధించిందని తెలిపారు. 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఊరూరా ఘనంగా జరపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సభ్యు లు పాపయ్య, పండరి, హన్మండ్లు, సాయిలు, రాములు, నిఖిల్, ఉన్నారు.

## అక్రమంగా నిల్వ ఉన్న20

# ట్రిప్పుల ఇసుక ట్రాక్టర్ పట్టివేత



మల్లాపూర్,జూలై 02(జనంసాక్షి) : మండలంలోని గోదావరి నది తీరం నుండి అక్రమ ఇసుక రవాణ తనిఖీ లో భాగంగా బుధవారం రోజు దా మరాజపల్లి గ్రామములో ఏ విధమై న అనుమతులు లేకుండా అక్రమం గా రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ ఏ విధమైన అనుమతులు లేకుండా నిల్వ చేసిన సుమారు 20 ట్రిప్పుల ఇసుకను వెంకట్రావ్ పేట్ గ్రామ శివారులో పట్టుకున్నట్లు అలాగే ఇసుక ట్రాక్టర్ను తాసిల్ కార్యాలయంలో ఉన్నట్లు ఎమ్మార్వో రమేష్ గౌడ్ ప్రకటన ద్వారా తెలిపారు.

## రాష్ట్ర అధ్యక్షుని ఎన్నిక సందర్భంగా

# మండల బిజెపి శ్రేణుల సంబరాలు



బోయిన్ పల్లి జూలై 02 (జనంసాక్షి) : భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులుగా నూతనంగా నియమిం పబడిన నరపరాజు రామచంద్రరావు భార తీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వ ర్యంలో మండల అధ్యక్షులు ఎడపల్లి పరు శరాములు సారధ్యంలో బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసు కొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ విద్యార్థి నాయకుడిగా, సీనియర్ న్యాయవాదిగా, శాసన మండలి సభ్యునిగా,ప్రస్థానం సాగించి, పేద ప్రజల కోసం అహర్నిషలు శ్రమించే పోరాట యోధుడు నరపరా జు రామచంద్ర రావు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ నూతన అధ్యక్షుడిగా నియమించడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదాహరి నరసింహాచారి మాజీ మండల అధ్యక్షులు గుడి రవీం దర్ రెడ్డి , మండల సీనియర్ నాయకులు బొంగోని అశోక్ గౌడ్, కొండం శ్రీనివా స్ రెడ్డి, జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి ,కొనుకటి హరీశ్,శరత్, గంగాధర్ చారి, సారంపల్లి రాజు, సుంకపాక ప్రభు, చిలుముల రమేష్, కందారపు వెంకటేష్, కళ్యాణం అనిల్, సింగిరి వెంకటేష్, సాయికుమార్, రజనీకాంత్, పసికంటి వెంక టేష్ , రేగుల రమేష్, నవీన్ , సావన్ పెల్లి అనిల్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహాలను త్వరగా నిర్మించుకోవాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 2 (జనంసాక్షి) : ఇందిరమ్మ గృహాలను త్వరగా నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్ వాన్ లబ్ధిదారు లకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి పట్టణ పరిధిలోని 13వ వార్డు బేక్రీయల్లో ఇద్దరు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులుకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ అందించి ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదవారు కూడా గౌరవంగా సొంత ఇంటిలో నివసిం చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని గృహ నిర్మాణ శాఖ అధికారుల సూచనల మేరకు నాణ్యతగా త్వరగా ఇండ్లు నిర్మిం చుకోవాలని సూచించారు. అలాగే ఎప్పటికప్పుడు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకొనుటకు లబ్ధిదారులకు సహకారం అందించాలని హౌసింగ్ పీడీ విజ యపాల్‌రెడ్డిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ కమిషన ర్ రాజేందర్, గృహనిర్మాణ మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## ఫోన్ టాపింగ్ అనవసరమైన అసత్య ప్రసారాలు



ముస్తాబాద్ జూన్ 2 (జనంసాక్షి): ముస్తాబాద్ మండల కేంద్రంలోని బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెం గని మనోహర్ , బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, బీఆర్ ఎస్ పార్టీ పైన ఫోన్ ట్యాపింగ్ విషయంలో అనవసరమైన అసత్య ప్రచారాలను, ఊహాజనిత ఆరోపణలు చేస్తున్న కొన్ని ఆంధ్ర మీడియా ఛానెళ్లకు కేటీఆర్ సేన, బీఆర్ఎస్ పార్టీ యూత్ నుండి హెచ్చరించారు. నిరాధారంగా మీడియాలో వ్యక్తిత్వ హననం చేస్తే, ఆరోపణలు చేస్తే భవిష్యత్తులో భౌతిక దాడులకైన వెనకాడబోమని కాంగ్రెస్‌కు కొమ్ముకాసే కొన్ని ఆంధ్ర ఛానల్‌లను హెచ్చరించారు. ఆంధ్ర మీడి యాలోని కొన్ని చానెళ్లు బీఆర్ఎస్ పార్టీపైన అక్కసుతో కేటీఆర్ గారిపైన అక్క సుతో వారికి నచ్చినట్టుగా మా పార్టీ నాయకులు పైన అసత్య ఆరోపణలు చేస్తున్న వారిని వదిలేది లేదని, బీఆర్ఎస్ అంటేనే ఉద్యమ నేపధ్యమని అసత్య ఆరోపణ చేస్తే ఎవ్వరిని వదిలిపెట్టమని తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజల దృష్టిని మళ్లించడానికి ప్రతివారం లేదా 15 రోజులకు సత్య దూరమైన విషయాలను తెరపైకి తెస్తూ అందరి దృష్టిని మరల్చ డానికి ప్రయత్నిస్తున్నారు కాంగ్రెస్ పార్టీకి ముఖ్యంగా ఒక సూచన మీకు ప్రజలు అధికారం ఇచ్చారు కాబట్టి మీరు ప్రజలకు ఇచ్చిన 420 హామీలు ఆరు గ్యారంట లను అమలుపరచండి కానీ ఎప్పుడూ బిఆర్ ఎస్ పార్టీని ఆడిపోసుకోవడం తగ దని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్, తంగళ్లపల్లి కేటీఆర్ సేన మండల అధ్యక్షులు వంగూరి దిలీప్, నందగిరి భాస్కర్ , నాయకులు యం డి.జహింగీర్, మండల ఉపాధ్యక్షులు మామిడాల విజయ్, కేటీఆర్ సేన మండల ఇంచార్జ్ చందన అంజయ్య పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీకి బిగ్ షాక్..!

- జిల్లా అధికార ప్రతినిధి పోతరవేన క్రాంతి రాజీనామా



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లాలో బీజేపీ పార్టీకి షాక్ తగిలింది. పెద్ద పల్లి జిల్లా అధికార ప్రతినిధి, మంథని మండల ఇన్చార్జి పోతరవేన క్రాంతి కుమార్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు బుధవా రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఈ టెల రాజేందర్‌కు బీజేపీ అధిష్ఠానం బీజేపీ రాష్ట్ర అధ్య క్ష పదవి ఇవ్వకపోవడం తనను చాలా బాధించిందని క్రాంతి ఆవేదన వ్యక్తం చేశా రు. అన్ని వర్గాల కులాల కార్మిక సంఘాల మద్దతున్న రాజకీయ నాయకుడు ఈటె ల రాజేందర్ అని వీరికి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇస్తే తెలంగాణలో పార్టీ మరింత బలోపేతం చెంది తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుంది అనే ఆశ ఉండే ది. కానీ ప్రజల మనిషి అయిన ఈటెల రాజేందర్‌కు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వక పోవడంతో మనస్తాపానికి గురైన నేను భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వా నికి,పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్నానని అన్నారు. ఇన్ని రోజులు స్వంత తమ్ముడిలా చూసి నాకు బీజేపీ పార్టీ లో ఎన్నో బాధ్యతలు ఇచ్చి గౌరవించిన పెద ్దపల్లి మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రు పట్ల సునీల్ రెడ్డికి,మాజీ ఎమ్మెల్యే రారెడ్డి కి, ఇన్ని రోజులు నాకు అన్ని విధాలుగా సహకరించిన బీజేపీ కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదములు తెలుపుతున్నానని అన్నారు. త్వరలోనే తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు.

## రెవెన్యూ సదస్సు దరఖాస్తులను

# త్వరితగతిన పరిష్కరించాలి



నిజాంసాగర్ జూలై 2 (జనంసాక్షి) : రెవెన్యూ సదస్సులో సమస్యలను పరిష్కరించేందుకు రైతుల నుంచి తీసుకున్న దరఖా స్తులను నెల రోజుల్లోపు పరిష్కరించాలంటూ బాన్స్వాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆదేశించారు. బుధవారం నిజాంసాగర్ తహసి ల్ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా రెవెన్యూ దరఖాస్తులను పరిశీలించిన అనంతరం మాట్లాడారు. నిజాంసాగర్ మండలంలో జరిగిన రెవెన్యూ సదస్సులలో 1195 దరఖాస్తు చేసుకోగా వాటిలో 306 మందికి నోటీసులు అంద జేశామని, మరో 87 మందికి నోటీసులు ఇంకా అందజేయలేదని వాటిలో చాలావరకు అటవీశాఖకు చెందిన దరఖాస్తులే వచ్చాయ ని ఆమె తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పనితీరుపై అడిగి తెలుసుకున్నారు ఆమె వెంట తహసిల్దార్ భిక్షపతి ఆర్ఐ సాయిలు సీనియర్ అసిస్టెంట్ విజయ్ సర్వేర్ శ్రీకాంత్ అన్నారు.

## శ్రీరాములపల్లి గ్రామంలోని కస్తూర్బా

## బాలికల పాఠశాలలో మెడికల్ క్యాంపు




జమ్మికుంట, జూలై 2 (జనంసాక్షి): ఇల్లంద కుంట మండలం ప్రా థమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని శ్రీరా ములపల్లి గ్రామంలో గల కస్తూర్బా బాలికల పాఠశాలలో బుధ వారం రోజున మెడికల్ క్యాంపు నిర్వహిం చారు. ఇందులో జన రల్ చెకప్‌తో పాటుగా సీజనల్ వ్యాధులపై చెకప్ చేశారు. వర్షా పాతం ఎక్కువగా నమోదవుతున్న వేళల్లో సీస నల్ వ్యాధులు డెం గ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి జ్వరాల బారిన పడకుండా ఉండాలని చెప్పారు. అలాగే బయట నుంచి వచ్చే కలుషిత, నిల్వ చేసిన ఆహారం తినడం వల్ల వాంతులు, విరోచనాలు అయ్యే అవ కాశాలు ఉంటాయని, పాఠశాల పరిస రాల పరిశుభ్రంగా,ఎక్కడ నీరు నిలువ లేకుండా ఉండాలని ,ప్రతిరోజు తినక ముందు హ్యా ండ్ వాష్ చేసుకుని తినాలని,హ్యాండ్ వాష్ టెక్నిక్స్ గురించి కూడా చెప్పారు. ప్రతి ఒక్కరూ పర్సనల్ హై జీన్ పాటించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడి కల్ ఆఫీసర్ డాక్టర్ తులసీదాస్. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లావణ్య, సిహెచ్ఓ శ్యామల, శ్రీనివాస్, రోజా రాణి,కవిత, ఉపాధ్యాయులు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొ న్నారు.

## మున్నూరుకాపు యువత జిల్లా సోషల్

# మీడియా కన్వీనర్‌గా సుధీర్ కుమార్



నిజామాబాద్ జిల్లా బ్యూరో జూలై 02 (జనంసాక్షి) : కామారెడ్డి జిల్లా మున్నూరు కాపు యువత సోషల్ మీడి యా కన్వీనర్‌గా బాన్సువా డకు చెందిన జి. సుధీర్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మున్నూరుకాపు ఫంక్షన్ హాల్ లో బుధవారం మున్నూరుకాపు సంఘం తెలంగాణ, మున్నూరు కాపు యువత, మున్నూరుకాపు సోషల్ మీడియా సంఘం ఆధ్వ ర్యంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఏర్పా టు చేశారు. ఈ కార్యవర్గ ఎన్నికలలో బాన్సువాడ కి చెందిన జి. సుధీర్ కుమార్ కామారెడ్డి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా ని యామతులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకి రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ నీలం సంజీవ్ పటేల్, మున్నూరుకాపు యువ త రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ నియామక పత్రాన్ని అందజేశా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మున్నూరుకాపు రైతులు, యువకులు, విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తాన న్నారు. అదేవిధంగా బీసీ రిజర్వేషన్ల పెంపు కొరకు పోరాడ తానని, కాపు జాతి ఎదురుకొంటున్న సమస్యల పరిష్కారానికి పా టుపడతానని, కామారెడ్డి జిల్లాలోని బీసీ హాస్టల్‌లో విద్యా ర్థులకు సరైన న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్ర మంలో మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వన వల ప్రవీణ్ కుమార్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కన్వీనర్ చి ంతపండు మహేందర్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్య దర్శి ఇమ్మిశెట్టి మోహన్, యువత రాష్ట్ర కార్యదర్శులు పాల్గొన్నారు.